క్లుప్తంగా

### శ్మశానవాటికకు నిధులు మంజూరు



మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

**పర్చూరు(చినగంజాం):** నాగులపాలెం గ్రామంలోని ముస్లిం శ్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు మైనార్టీ నాయకులు షేక్ కరిముల్లా సోమవారం తెలిపారు. శ్మశాన వాటికలో సీసీ రోడ్డు, ప్రహరీ నిర్మాణానికి వీటిని వినియోగించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫయాజ్, షేక్ షుకూర్, షేక్ మౌలాలి, అబ్దుల్ వహీద్, ఫరీద్, మహబూబ్ బాషా, ఖాదర్ బాషా, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

### తొలకరితో సార్వాకు సమాయత్తం



మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి

**మేదరమెట్ల:** ఈ ఏడాది పదో రోజులు ముందుగానే తొలకరించిచందని మండల వ్యయసాయాధికారి పీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో తొలకిరి తరువాత సార్వా సాగుపై రైతులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వర్షాధార పంటలను సకాలంలో విత్తినపుడే మంచి పంట దిగుబడులు సాధించే అవకాశం ఉందని చెప్పారు. అనుకూలమైన రుతుపవనాలు, వర్షాలు పడుతున్నందున నేలలను పంటలు వేసేందుకు సిద్ధం చేసుకోవాలని సూచించారు. విత్తనం విత్తబోయే ముందు ప్రతి రైతు విత్తనాలను విత్తన శుద్ధి చేసకోవాలని చెప్పారు. సేంద్రియ వ్యవసాయం చేసి నేలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, స్థానిక వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

### వేసవి శిక్షణ శిబిరం ముగింపు



మెమొంటోలు అందజేస్తున్న నిర్వాహకులు

**చినగంజాం:** బాలబాలికలు క్రీడల శిక్షణా శిబిరంలో నేర్చుకున్న నైపుణ్యాలతో క్రీడలలో తమ ప్రతిభను కనబరచాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కుక్కల రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక బాలకోటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న వివిధ రకాల క్రీడల వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో సోమవారం బాల, బాలికలకు పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. అండర్-12 , అండర్-14, 16 విభాగాలలో బాలబాలికలకు పలు రకాల క్రీడలలో శిక్షణ ఇచ్చి పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.


### స్పౌజ్ నిబంధనలు పాటించాలి

**అద్దంకి:** స్పౌజ్ పెట్టిన ఉపాధ్యాయులు నిబంధనలకు దగ్గరగా మాత్రమే ప్లేస్‌లు కోరుకోవాలని ఎస్ఎస్‌టీఎఫ్ సంఘ నాయకులు అన్నారు. ఆ సంఘం తరుపున ప్రకాశం జిల్లా డీఈవో అత్తోటి కిరణ్‌కుమార్‌కు మెమొరాండం సోమవారం అందజేశారు. స్పౌజ్ రూల్స్‌కు వ్యతిరేకంగా నడిచిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తమకు డీఈవో హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌టీఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి సోమేపల్లి హనుమంతరావు, జిల్లా గౌరవ అధ్యక్షురాలు కే మాధవి, జిల్లా నాయకులు చప్పిడి కేశవరావు, దామా సుబ్బారావు పాల్గొన్నారు.

# క్షణం క్షణం.. భయం భయం!



కూలేందుకు సిద్ధంగా ఉన్న గ్రామ రెవెన్యూ అధికారుల గ్రామచావిడి భవనం



శ్లాబు పెచ్చులూడి బయటపడిన ఇనుప చువ్వలు

- కూలేందుకు సిద్ధంగా గ్రామచావిడి భవనం
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**చీరాల టౌన్:** ఎప్పుడో కట్టిన ప్రభుత్వ భవనాలు నేడు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. రెవెన్యూ వ్యవస్థలో వీఆర్వోలు ఎంతో కీలకం. గ్రామాల్లోని ప్రజలకు అవసరమైన ధ్రువీకరణలు, భూమి శిస్తు వసూళ్లు, తదితర రెవెన్యూ సమస్యలను గ్రామస్థాయిలో పరిష్కరించే అధికారులు వీఆర్వోలు. గతంలో వీఆర్వోలు సాయంత్రానికల్లా తమ విధులను నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అప్పటి ప్రభుత్వాలు గ్రామ చావిడి భవనాలను నిర్మించింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వీఆర్వోల కోసం ఎదురు చూపులు చూడకుండా ఉండేందుకు వీఆర్వోలను గ్రామచావిడిలో ఉండేలా పట్టణంలోని ఎంజీసీ మార్కెట్ సమీపంలో కోటి రూపాయలకు పైగా విలువ చేసే స్థలంలో గ్రామచావిడిని ఏర్పాటు చేశారు. గత కొన్ని పంవత్సరాల క్రితం వరకు ఈభవనంలోనే వీఆర్వోలు అందుబాటులో ఉండేవారు. అయితే ప్రస్తుతం గ్రామచావిడి భవనం శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. నిత్యం వందలాది మంది ప్రజలు, వస్త్రవ్యాపారులు, జనసంచారం అధికంగా ఉంటే ఈ భవన పరిధిలో ప్రస్తుతం భయానక పరిస్థితులు నెలకొన్నాయి.

**ఎప్పుడు కూలుతుందోనని..**

వివరాల్లోకెళితే.. పట్టణంలోని మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ సమీపంలో 1968లో 10 సెంట్ల స్థలంలో గ్రామచావిడి భవనాన్ని నిర్మించారు. గతంలో గుంటూరు కలెక్టరేట్ పరిధిలో ఉండే ఈభవనాన్ని అప్పటి గుంటూరు కలెక్టర్ ఎండీ రాజశేఖర్ ప్రారంభించారు. గ్రామ రెవెన్యూ అధికారులు ఈగ్రామ చావిడిలోనే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే వారు. ఈభవనంలో వీఆర్వోలకు, ప్రజలకు వేచి ఉండు గదిని, రికార్డు గదిని ఏర్పాటు చేశారు. అయితే కొన్నేళ్ల నుంచి ఈభవనం శిథిలావస్థకు చేరడంతో రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు గ్రామచావిడి వినియోగాన్ని ఆపివేశారు. ఈభవనం శ్లాబులు పెచ్చులూడి పడిపోవడంతో చావిడిలోని రికార్డులన్నింటిని రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. ప్రస్తుతం ఈగ్రామచావిడి పురాతనం అయ్యింది. ఎప్పుడు కూలుతుందో.. ఏ గోడ పడిపోతుందో తెలియక భవనం చుట్టు ఉన్న వివిధ వ్యాపారులు, ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. చీరాల ఎంజీసీ మార్కెట్ రోడ్డులో ఉన్న ఈప్రభుత్వ స్థలం ప్రస్తుతం కోట్లకు చేరుకుంది. విలువైన స్థలంలో ఉన్న ఈభవనంలోని శ్లాబులు ఊడిపోయి ఇనుప చువ్వలు భయటపడటంతో పాటుగా మొక్కలు ఏపుగా పెరిగి ప్రమాదకరంగా మారాయి. ప్రమాదకర స్థితిలో ఉన్న ఈభవనాన్ని కూల్చి వేసి ప్రభుత్వం నిధులు కేటాయించి నూతన గ్రామ చావిడి కార్యాలయాన్ని నిర్మించాలని ప్రజలు, వీఆర్వోలు కోరుతున్నారు.

**తహశీల్దార్ కె. గోపికృష్ణ ఏమంటున్నారంటే..**

ఈవిషయమై చీరాల తహశీల్దార్ గోపికృష్ణను వివరణ కోరగా శిథిలావస్థకు చేరిన గ్రామచావిడి భవనంపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు అందించాం. గ్రామ చావిడి భవనం పూర్తిగా శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉందని తగిన చర్యలు తీసుకోవాలని కోరాం . జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాల వస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటాం.

## వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయండి



గాదె మధుసూదన్‌రెడ్డి

**పర్చూరు(చినగంజాం):** వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే వెన్నుపోటు దినాన్ని నియోజక వర్గ కేంద్రం పర్చూరులో నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాదె మధుసూదన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అబద్ధపు హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను మోసగించి వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు పోకడలకు నిరసనగా చేపట్టిన కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## దుగ్గిరాల సమాధిని చారిత్రాత్మక ప్రదేశంగా తీర్చాలి

**చీరాల టౌన్:** స్వాతంత్ర సమరయోధుడు, చీరాల-పేరాల ఉద్యమ సారధి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య సమాధి శిథిలావస్థకు చేరిందని.. సమాధిని చారిత్రాత్మక ప్రదేశంగా తీర్చిదిద్దాలని పలువురు యువకులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం చీరాల ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పలువురు యువకులు చీరాల ఆర్డీవో తూమాటి చంద్రశేఖర్ నాయుడును కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. రామ్‌నగర్‌లో ఉన్న దుగ్గిరాల సమాధి ప్రదేశం చెత్తాచెదారాలతో నిండిపోయిందని మహనీయుల సమాధులను కాపాడి చారిత్రాత్మక ప్రదేశాలుగా తీర్చిదిద్ది భావితరాలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో నీలం శ్రీనివాసరావు, షేక్ జమాల్ బాషా, దాసరి రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందిస్తున్న చిత్రం

## ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగా



ఉప్పుటూరులో అవగాహన కల్పిస్తున్న వైద్యులు

**పర్చూరు(చినగంజాం):** ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలని ఈవోపీఆర్డీ కే సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం పర్చూరులో అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో సోమవారం మండల స్థాయిలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. యోగా చేయడం ద్వారా పైసా ఖర్చు లేకుండా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఉప్పుటూరు హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజల చేత యోగాసనాలు వేయించారు. గ్రామ ప్రజలకు యోగాతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నూతలపాడు ఆయుర్వేద వైద్యులు డీ శ్రీనివాసరావు, ఎంఈఓ 2 వెంకటరామయ్య, ఎంపీఎం రామకృష్ణ, పర్చూరు పంచాయతీ కార్యదర్శి ఏ మస్తాన్ రావు, వీఆర్వో వై శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బల్లికురవ:** ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ 45 నిమిషాల పాటు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక రుగ్మతల నుంచి చెక్ పెట్టవచ్చని అంబడిపూడి ఆయుష్ వైద్యశాల ఫార్మసిస్ట్ వీ శేషసాయి అన్నారు. బల్లికురవలో ఐదు రోజులుగా సచివాలయ సిబ్బంది సెక్రటరీలకు నిర్వహిస్తున్న శిక్షణ సోమవారంతో ముగిసింది. కొప్పరపాడు, మాల్లాయపాలెం, కూకట్లపల్లి, కొణిదెన, కొత్తూరు, కొమ్మినేనివారిపాలెం, ఎస్ఎల్‌గుడిపాడు సచివాలయాల్లో 40 మందికి శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో కుసుమ కుమారి తెలిపారు.



అంబడిపూడిలో యోగాపై అవగాహన కల్పిస్తున్న శిక్షకులు

### కాలేజీ వసతి గృహంలో అడ్మిషన్లు

**అద్దంకి:** పట్టణంలోని ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న కాలేజీ వసతి గృహంలో చేరేందుకు అడ్మిషన్లు కోరుచున్నట్లు ఇన్‌చార్జి వార్డెన్ సీహెచ్ రాజేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వసతి గృహంలో డిగ్రీ, ఇంటర్ చదువుతున్న బాలికలకు రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాస్తారని చెప్పారు. పూర్తి వివరాలకు 90529 08845లో తెలుసుకోవచ్చని చెప్పారు.

### వృద్ధాప్య పెన్షన్లకు దరఖాస్తులు

**చీరాల అర్బన్:** ఏపీఎస్ఆర్టీసీలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కార్మికుల నుంచి సీసీఎస్ సంస్థ నుంచి వృద్ధాప్య పెన్షన్లు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల అసోసియేషన్ చీరాల డిపో కార్యదర్శి సీహెచ్ చంద్రశేఖర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 నాటికి 59 సంవత్సరాలు నిండి సీసీఎస్‌లో ఐదేళ్ల సభ్యత్వం కలిగి ఉన్నవారు అర్హులన్నారు. ప్రతి ఆర్టీసీ ఉద్యోగి ఎస్‌బీఐ బ్యాంకు పాస్ బుక్, బస్ పాస్ జిరాక్స్ కాపీతో డిపో కమిటికి అందించాలని, దరఖాస్తులకు ఈనెలాఖరు లోపు అందించాలన్నారు

### వైభవంగా శిడిమహోత్సవం ప్రారంభం



అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

**చినగంజాం:** కనక నాగవరపమ్మ శిడి మహోత్సవ కార్యక్రమం మండలంలోని సంతరావూరు గ్రామంలో సోమవారం ప్రారంభించారు. 2వ తేదీ సోమవారం నుంచి ప్రారంభమై ఈనెల 10 వతేదీ వరకు నిర్వహించే శిడి మహోత్సవ కార్యక్రమంలో మొదటి రోజు కార్యక్రమాన్ని సంతరావూరు గ్రామంలో నిర్వహించారు. ఇందులో భాగంగా కనక నాగవరపమ్మ అమ్మవారు విగ్రహాలను అత్యంత శోభాయమానంగా అలంకరించి గ్రామంలోని మీసాల బాబురావు ఇంటి వద్ద గల గిలకల మందిరం నుంచి బయలు దేరి అమ్మవారి నిధి వరకు ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో, భక్తులు నామస్మరణల మధ్య అత్యంత ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

### కోటపాడులో నేత్రదానం

**జే.పంగులూరు:** మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన పేర్ని హనుమయ్య (లేటు) భార్య పేర్ని వెంకాయమ్మ (91) ఆదివారం రాత్రి వృద్ధాప్యంతో మరణించింది. మృతురాలు వెంకాయమ్మ నేత్రాలను రోటరీ క్లబ్ ద్వారా శంకర్ కంటి వైద్యశాలకు దానం చేశారు. దీనిలో ఆసుపత్రి వారికి సమాచారం ఇవ్వడంతో వైద్య సిబ్బంది మృతురాలి కంటి కార్నియాను సేకరించారు. వెంకాయమ్మ కోడలు పేర్ని పార్వతి, మనవరాలు గాయత్రి సహకారంతో గ్రామం మాజీ సర్పంచ్ తాటి చిన్న సుబ్బారావు, పేర్ని స్వరాజ్యలక్ష్మి ప్రేరణతో ఈ నేత్రదానం జరిగింది.

## పేదలకిచ్చిన హామీలు అమలు చేయాలి




ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

**సంతమాగులూరు(అద్దంకి):** పేదల ఇల్లు కట్టుకోవడం కోసం మూడు సెంట్ల స్థలం ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. అలాగే ఇంటి నిర్మాణం వ్యయం పెరిగినందున, నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సీపీఐ సంతమాగులూరు మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి ఏసోబు, సహాయ కార్యదర్శి కాలేషా, ఖాదర్‌బాషాలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేసి మాట నిలుపుకోలేకపోయిందని దుయ్యబట్టారు. సజ్జాపురం గ్రామంలో వీవోఏ డీ అనురాధ రూ.10 లక్షల డ్వాక్రా నిధులను తన సొంతానికి ఉపయోగించుకుని సభ్యులకు చేసిన మోసాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తదనంతరం స్థానిక తహసీల్దారుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చీదర్ల కొండయ్య, పగిడి ఏసు, పగిడి వెంకటేశ్వర్లు ,బోదాల వీరయ్య, మొగిలి నాగరాజు ,నాగురవలి, షేక్ మౌలాలి, అల్లడి శీను మస్తాన్వలి, షేక్ మహమ్మద్ నిషా, షేక్ షకీల తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పరికరాలతో వైద్య సేవలు

- డీఎంహెచ్‌వో విజయమ్మ

**చీరాల టౌన్:** చీరాల ప్రాంత ప్రజలకు కావాల్సిన వైద్య సేవలను ఆధునిక వైద్య పరికరాలతో అందించడం చీరాల ప్రజలకు ఒక వరమని.. వైద్య సేవలను లాభాపేక్షతో కాకుండా సేవగా భావించి లత హాస్పిటల్ వైద్య సేవలందించాలని బాపట్ల జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ అన్నారు. సోమవారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన లత హాస్పిటల్ ప్రారంభోత్సవం నిర్వహించారు. హాస్పిటల్ ఓపీ, ట్రీట్‌మెంట్ గదులను జిల్లా డీఎంహెచ్‌వో, హాస్పిటల్ భవనాన్ని హైమా హాస్పిటల్ అధినేత డాక్టర్ గుంటుపల్లి హైమా సుబ్బారావు, గదులను డాక్టర్ రత్నకుమార్ సాల్మన్, ఆపరేషన్ థియేటర్‌ను డాక్టర్ జీ కృష్ణచైతన్యలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్య సేవలను వ్యాపార దృష్టితో కాకుండా సేవా గుణంతో చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అంకితభావంతో రోగులకు వైద్య సేవలందించి ప్రాణాలు కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ అధినేతలు డాక్టర్ జి.రాజ్‌కుమార్, డాక్టర్ కె.శేఖర్ యాదవ్, ఐఎంఏ వైద్యులు పి.శ్రీకాంత్, రవితేజ, ఎం.శ్రీకాంత్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో విజయమ్మ, ఇతర ప్రముఖులు

## ఘనంగా దుగ్గిరాల జయంతి వేడుకలు

**చీరాల అర్బన్:** ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్కులోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చీరాల-పేరాల పన్నుల నిరాకరణ ఉద్యమానికి నాంది పలికారన్నారు. బ్రిటిష్ వారిని గడగడలాడించి, రామదండు యువసేన అనే సేవా సంస్థను స్థాపించారన్నారు. విజయవాడలో ఏఐసీసీ మహాసభకు లక్షలాది ప్రజానీకం పాల్గొనగా రామదండు యువసేన వారికి సహకరించి సభను జయప్రదం చేశారన్నారు. అందుకు ఆనాడు మహాత్మాగాంధీ, ఇతర జాతీయ నాయకులు దుగ్గిరాల గోపాలకృష్ణయ్యను అభినందించారన్నారు. దుగ్గిరాల ఆశయాలను నేరవేర్చేందుకు చీరాలలో కొంత మంది ప్రముఖులు స్థలాలను దానం చేశారన్నారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు మీద మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు. భావితరాలకు చీరాల-పేరాల ఉద్యమ స్ఫూర్తిని చాటాలని కోరారు. కార్యక్రమంలో కొత్రపు జనార్దనరావు, అర్వపల్లి కుమార్, గుడివాడ వేణుగోపాల్, ఎస్.బాలకృష్ణమూర్తి, కోట వెంకటేశ్వరరెడ్డి, దోగిపర్తి సురేష్, శీరాం రమేష్, మువ్వల శివప్రసాదరావు, జి.శ్రీను, కనకలింగేశ్వర రావు, నాగవీరభద్రాచారి, చంద్రశేఖర ప్రసాద్, బీరం సుందరరావు, వదలి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గోపాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

## విద్యార్థులకు నగదు పంపిణీ

**చీరాల రూరల్:** స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జయంతిని సోమవారం వాకర్స్ ఇంటర్నేషనల్ ఎస్ఆర్అండ్‌పిఎం హైస్కూలు చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైస్కూలు క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దుగ్గిరాల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు దోగుపర్తి వెంకట సురేష్ నగదు ప్రోత్సాహకాలు అందించారు. అలానే ప్రభుత్వాసుపత్రిలో మధ్యాహ్న పథకం కోసం రూ. 2 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పీ రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్, వలివేటి మురళీకృష్ణ, నారాయణమూర్తి, వీరాంజనేయులు, డి. సుబ్బారావు, చీమకుర్తి బాలకృష్ణ, పూర్ణా, జివై. ప్రసాద్, బాల వెంకటేశ్వర రావు, వాకింగ్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న వాకర్స్ సభ్యులు





కొప్పరపాలెంలో రైతులతో మాట్లాడుతున్న ఏవో




కారంచేడులో మాట్లాడుతున్న ఏఓ



యద్దనపూడిలోరైతులతో మాట్లాడుతున్న ఏడీఏ



వేటపాలెంలో మాట్లాడుతున్న ఏఓ కాశీవిశ్వనాథ్

# రైతులు ఖరీఫ్‌కు సమాయత్తం కావాలి

**యద్దనపూడి:** సాగర్ నీరు విడుదలవుతున్న నేపథ్యంలో రైతులు ఖరీఫ్ పంట సాగుకు సిద్ధం కావాలని పర్చూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ మోహన రావు సూచించారు. మండలంలోని పూనూరులో 2025 ఖరీఫ్ పంటకు సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏవో ఎన్ మేరిమ్మ అధ్యక్షతన ఏడీఏ మాట్లాడుతూ ఖరీఫ్‌లో ముందస్తుగా ఎన్ఎస్‌పీ కెనాల్ నీటిని విడుదల చేస్తారని, కనుక రైతులు మొక్కజొన్న పంటని సాగు చేసుకోవాలని తెలియజేశారు. వరి విత్తనాలను కాలువ నీరు విడుదలైన వెంటనే నారుమళ్లు వేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయాధికారి మేరిమ్మ మాట్లాడుతూ రైతులకు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ చేస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పూనూరు వీఏఏ ఏ హరీష్, రైతులు ఈదర శ్రీనివాసరావు, బత్తుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**కౌలు రైతులకు అవగాహన..**

**వేటపాలెం:** గ్రామాల్లో ఉన్న కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు పొందడంపై అవగాహవాన కల్పించాలని ఏవో ఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, వీఏఏలు, రెవెన్యూ సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ ఇప్పటి వరకు మండల పరిధిలోని తొమ్మిది గ్రామ పంచాయతీల పరిధిలో కేవల 65 మంది కౌలు రైతులు మాత్రమే సీసీఆర్సీ కార్డులు అందించామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ పార్వతి, డీటీ శ్రీకాంత్, వీఆర్వోలు పాల్గొన్నారు.

**బల్లికురవ:** రుతుపవనాల ప్రవేశం అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున గ్రామాల వారీగా రైతులు వ్యవసాయ పనులకు సమాయత్తం అవుతున్నారని వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి అన్నారు. సోమవారం కొప్పరపాలెం, వేమవరం, పాతమల్లాయపాలెం, రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ పంటల సాగుపై రైతులతో ఆమె మాట్లాడారు. నాణ్యత కలిగిన మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విధిగా బిల్లు తీసుకుని దాచుకోవాలని చెప్పారు.

**కారంచేడు:** ఈ ఏడాది ఖరీఫ్ ముందస్తు సాగుకు అవసరమైన జాగ్రత్తలు అవసరమని వ్యవసాయాధికారి కే సుధీర్‌బాబు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన కారంచేడు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు కే వీరనారాయణ, ఉపాధ్యక్షుడు దగ్గుబాటి వెంకన్న, బీ శ్రీనివాసరావు, రత్తయ్యచౌదరి, శ్రీనివాసరావు, రైతులు, వీఏఏలు పాల్గొన్నారు.